తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

**వరంగల్ - ఆదిలాబాద్**

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
2 అక్టోబర్ 2025

పేజీలు : 08






# కనిపించని పాలపిట్ట

## ఆవాసాలు కరువై వాటి మనుగడకు ముప్పు!

- 30% వరకు తగ్గిపోయాయంటున్న పక్షి జాతుల నివేదిక
- కనిపించని అడవులు, గడ్డి మైదానాలు
- క్రమంగా క్షీణిస్తున్న రాష్ట్ర పక్షి

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి): ఆ పిట్టకు ప్రమాదం వచ్చి పడింది. కపాడుకోలేకపోతే వాటి మనుగడకే ప్రమాదం. ఏమా పిట్ట? దసరా పండుగకు పాలపిట్టను చూస్తే అందరికీ శుభం కలుగుతుందని నమ్మకం. దసరా రోజు ప్రత్యేకంగా ఆ పిట్టను ఎలాగైనా చూసి తీరాలని మరీ వెతుక్కుంటూ చాలామంది ప్రయత్నం చేస్తుంటారు. కానీ ఇప్పుడు వాటి మనుగడకే ముప్పు వాటిల్లింది. పిట్ట కనిపించకుండా పోతుంది. ఎంత వెతికినా వాటి జాడ కూడా తెలియకుండా పోతుంది. ఆదిలాబాద్ జిల్లాలో క్రమంగా క్షీణిస్తున్న తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టపై జనంసాక్షి అందిస్తున్న దసరా పండుగ ప్రత్యేక కథనం.**

పొద్దున్నే లేవగానే పల్లెల్లో ఉన్న వ్యవసాయ గట్లపై ఉండే చెట్ల పైన, అడవికి సమీపంలో ఉండే గడ్డి మైదానాల వెంట పాలపిట్టలు కనిపిస్తూ సందడి చేసేవి. కానీ ఇప్పుడు అవి కనిపించడం గాని వాటి సందడి గాని మచ్చుకైనా కనిపించడం లేదు ఎక్కడో కొన్ని చోట్ల తప్ప. మనదేశంలో 1,300 రకాలకు పైగా పక్షి జాతులు ఉన్నాయి. ఇటీవలి కాలంలో భారత పక్షి జాతుల స్థితిగతుల నివేదిక ప్రకారం కొంతమంది పక్షి జాతుల నిపుణులు 942 పక్షి జాతులపై అధ్యయనం చేపట్టగ ఆ అధ్యయనంలో 178 రకాల పక్షి జాతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఆ పక్షులకు వెంటనే సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అందులో ఈ పాలపిట్ట ఒకటి కావడం విశేషం! ఇప్పుడు ఈ పాలపిట్ట మనుగడ ప్రమాదంలో పడిపోయింది. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అడవులు, గడ్డి మైదానాలు, పల్లెల్లో ఉండే చేను, పొలం గట్ల వెంట ఉండే చెట్లపైన ఈ పిట్టలు ఎక్కడ చూసినా కనిపించి సందడి చేసేవి. దసరా పండుగ వచ్చిందంటే ఈ పిట్టని చూస్తే అంత శుభం జరుగుతుందని నమ్మకం. దీంతో దసరా పండుగకు ఈ పిట్టను ఎలాగైనా చూడాలని ప్రజలు పల్లెల్లో అడవులు వ్యవసాయ శివారు ప్రాంతాలకు వెళ్లి మరీ చూసి సంతోషించే వారు. కానీ ఇప్పుడు ఆ రోజులు పోయాయి. ఆ పిట్టల సంఖ్య క్రమంగా క్షీణిస్తూ వస్తుంది. ఎంత వెతికినా అవి కనపడని స్థితికి చేరుకుంది. ఆ పిట్టలు ఎక్కడ ఏ ప్రాంతంలో సంచరిస్తున్నాయో కూడా తెలియని సందర్భాలు నెలకొన్నాయి.

అడవుల నరికివేత, వ్యవసాయం చేసుకునే భూముల వెంట గట్లపై ఉండే దూరల పొంట ఉన్న చెట్ల తొర్రల్లో ఈ పిట్టలు తమ అవాసాలుగా ఎంచుకొని

మిగతా 6లో..

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 1 (జనంసాక్షి) : సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహసిల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందు కొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులకు మిగతా 6లో..






# విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



వరంగల్ ప్రతినిధి,అక్టోబర్ 1 **(జనంసాక్షి):** విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.







## తక్షణమే పెన్షనర్స్ బెనిఫిట్స్ విడుదల చేయాలి



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 01(జనం సాక్షి):**2024 మార్చి నెల నుండి రిటైర్ అయిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సమావేశం విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వరంగల్ నుండి ఆర్ వెంకటాచలం ముఖ్య అతిథిగా మరియు జిల్లా కన్వీనర్ సంకా బద్రినారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని 35, 40 సంవత్సరములు పనిచేసే రిటైర్ అయిన ప్రభుత్వ సిబ్బందికి సకాలంలో బెనిఫిట్స్ విడుదల చేయకపోవడం వలన అనేక ఆర్థికపరమైన, మానసికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కావున ప్రభుత్వం వెంటనే పెన్షనర్స్ యొక్క బెనిఫిట్స్ ను విడుదల చేసి ఆదుకోవాలని కోరుతున్నారు . లేనియెడల భవిష్యత్తులో విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ హైదరాబాదులో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా విశ్రాంత మార్చి 2024 ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘానికి కన్వీనర్ గా సంకా బద్రి నారాయణని ఎన్నుకోవడం జరిగింది . ఈ సమావేశంలో సోమ గోవర్ధన్, బాణాల గోవర్ధన్, గుదె చంద్రమౌళి , శ్రీరాం రమేష్ బాబు,విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం జిల్లా, మండల శాఖ అధ్యక్షులు మైస నాగయ్య, సోమయ్య, వెంకట రెడ్డి, మహేందర్, మోహనరావు, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ధామంలో మొక్కలు నాటిన సీనియర్ సిటిజన్స్



**చెన్నారావుపేట, అక్టోబర్ 1(జనం సాక్షి):** అంతర్జాతీయ వయోవృద్ధుల 35వ దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలోని స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, వరంగంటి మల్లయ్య, కంది నారాయణ రెడ్డి, చందుల కృష్ణమూర్తి, అడుప సత్తయ్య, కోరె కట్టయ్య, పాల్గొన్నారు.

## దేవతల స్వరూపాల అలంకరణలో చిన్నారులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 1 (జనం సాక్షి):** దేవతల స్వరూపాలుగా తొమ్మిది మంది చిన్నారుల ను అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గీత రాజ్ పురోహిత్ ప్రకాష్ సింగ్ రాజ్ పురోహిత్ 9 మంది చిన్నారులను దేవతల స్వరూపాలుగా ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక రాజ్ పురోహిత్, కైలాసింగ్ రాజ్ పురోహిత్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళలో ప్రొఫెసర్ దంపతుల పూజలు

**గణపురం, అక్టోబర్ 01(జనం సాక్షి):**కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# ఉర్సు రంగాలీల మైదానంలో దసరా ఉత్సవాలు

### ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 01 (జనం సాక్షి )**వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ ప్రాంతం ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా తేదిబీ 02-10-2025 మధ్యాహ్నం 03:00 గంటల నుండి తేదిబీ 03-10-2025 ఉదయం 05:00 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు సన్ ప్రీత్ సింగ్ తెలిపారు-ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్ నుండి ఐనవోలు ఆర్చ్,వెంకటాపురం, కరుణాపురం మీదుగా వెళ్లవలెను, -కరీంనగర్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు,కొత్తపేట, ఎనుమములు, లేబర్ కాలనీ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను,- హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నెలు క్రాస్ నుండి వెళ్లవలెను.-ఉర్సు గుట్టకు వచ్చే వాహనాల కోసం క్రింది ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడము జరిగినది-హన్మకొండ హంటర్ రోడ్ నుండి ఉర్సు గుట్టకు వచ్చే వాహనాలు కొలంబో హాస్పిటల్, బిఆర్ నగర్ ఎదురుగా గానుగ ఆయిల్ పాయింట్ దగ్గర -ఆకుతోట ఫంక్షన్ హాల్, నాని గార్డెన్ జె ఎస్ ఎం స్కూల్ నందు మీ యొక్క వాహనాలను పార్కింగ్ చేయగలరు.-కడిపికొండ నుండి వచ్చే వాహనాలు భారత్ పెట్రోల్ పంపు దగ్గర పార్కింగ్ చేయగలరు,- ఆర్టీవో జంక్షన్ నుండి వచ్చే వాహనాలు, లక్ష్మీ ఫంక్షన్ హాల్ ఒపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గర పార్కింగ్ చేయగలరు,-కరీమాబాద్ నుండి వచ్చే వాహనాలు భీరన్న గుడి దగ్గర పార్కింగ్ చేయగలరు,




## మహాదేవ్ శక్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేకసేవ..
### ఊరూరా శక్తితత్వ శిక్షణ

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 01,(జనంసాక్షి)** మహాదేవ్ శక్తి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు ఊరూరా అట్టహాసంగా నిర్వహించారు. భక్తుల హృదయాల్లో భక్తి జ్వాలలు రగిలింపజేశారు.అమ్మవారి శక్తిని అరాదించేందుకు వేలాదిమంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఉత్సవాల్లో దుర్గామాత మండపాల్లో ప్రతిరోజూ భక్తులకు శక్తి తత్వ సాధన శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రతిఒక్కరు అమ్మ మంత్ర జపం చేసి అమ్మ ములతత్వం తెలుసుకుని అమ్మవారి శక్తి తత్వాన్ని గ్రహించారు.ప్రతిరోజూ అమ్మానామ స్మరణతో ,బతుకమ్మ ఆట పాటలతో నూతన ఉత్సాహం పొందారు.ఈసందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారి ఆరాదన ప్రతివ్యక్తిలో విశ్వాసాన్ని పెంపోందిస్తుందని,వ్యక్తిలో దాగి ఉన్నఅంతరంగిక శక్తిని సాధన ద్వారావెలికితీయవచ్చన్నారు.భక్తులతో మార్పుద్వారా సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం,సేవ భావాలను పెంపోంచ వచ్చన్నారు.తొమ్మిది రోజులప్6 250 పై చిలుకు మండపాల్లో శక్తి ఆరాదన శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు.

## మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు
### ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**పరకాల, అక్టోబర్ 1 (జనం సాక్షి):**పరకాల పట్టణంలోని కనక దుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10 వ రోజు మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండి తులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు ,హెూమం నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పరకాల ప్రముఖ వైద్యులు డా. సిరంగి సంతోష్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు,శ్రీకాంత్,నిఖిల్,సాయి,రాకేష్,అవినాష్,బండిరమేష్,రాజేంద్రప్రసాద్,సత్యం,వరప్రసాద్,భరత్,చరణ్,శివ,రజనీకాంత్, అశోక్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలి
### చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ



**చెన్నారావుపేట, అక్టోబర్ 1 (జనం సాక్షి):** ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మీద పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లను వెంటనే తొలగించాలన్నారు. శిలాఫలకాలు, రాజకీయ నాయకుల విగ్రహాలు ఉంటే ముసుగులు కప్పాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. అనంతరం ఎన్నికల నియమ నిబంధనల గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎస్సై రాజేష్ రెడ్డి, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.10 వేల 400 ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 1(జనం సాక్షి): బాధిత కుటుం బానికి కాంగ్రెస్ నాయకులు రూ.10 వేల 400 ఆర్థిక సహాయ ంగా అందించారు .మండలంలోని లింగగిరి గ్రామంలో ఇటీవల మరణించిన పొన్నం రాములు కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు అతని కుటుంబా నికి కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్ 50 కిలోల బియ్యాన్ని అందించారు.అలాగే గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రూ.10వేల 400ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంద సోమయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చీకటి చిన్న రాజు, ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, ప్రధాన కార్యదర్శిలు తాడేం ప్రభాకర్, సప్పిడి సాగర్, కార్యదర్శి పైండ్ల వెంకన్న, కోశాధికారి భూపాల ప్రసాద్, బూడిది వెంకన్న, బూడిది కుమారస్వామి, చిన్న వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసునూరి ప్రణయ్, ప్రధాన కార్యదర్శిలు మాదారపు ఎనోష్, మంద అఖిల్, యూత్ కార్యదర్శి కుక్కల రాజు, ముదురుకోళ్ల యాకన్న, కూరపాటి సంపత్, ఆకుల నవీన్, పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ చేయించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**జనం సాక్షి నెక్కొండ,**నెక్కొండ మండల కేంద్రంలోని ఆగస్టు 1న నవత ఆటో యూనియన్ సభ్యులందరికీ తన సొంత ఖర్చులతో ఉచితంగా ప్రమాద బీమా చేపిస్తానన్న మాట ప్రకారం. 160 మంది డ్రైవర్లకు సంవత్సరం పాటు ఉచితంగా ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయల బీమా ఇన్సూరెన్స్ చేపించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ సెంటర్లో నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడెం సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్సూరెన్స్ భీమ పత్రాలను నవత ఆటో యూనియన్ డ్రైవర్లకు అందించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ సందర్భంగా సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఒక సంవత్సరమే కాకుండా ఐదు సంవత్సరాలు కంటిన్యూగా నేనే ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ పాలసీ బీమా అందరికీ చెల్లిస్తానని ఇంకా ఎవరైనా డ్రైవర్లు ఉంటే వాళ్ల పేర్లు కూడా పంపించాలని యూనియన్ బాధ్యులకు తెలిపారు. డ్రైవర్ల అందరూ ప్రభుత్వానికి పరోక్షంగా సేవ చేస్తున్నారని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుటలో డ్రైవర్ల పాత్ర కీలకమని, వీరి కుటుంబాలు వీరిపై ఆధారపడి ఉన్నాయని, ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఎవరో ఏదో సహాయం చేస్తారని ఎదురు చూడకుండా చట్టప్రకారం ఇన్సూరెన్స్ చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఇలాంటి ఇన్సూరెన్స్ లను వినియోగించుకోవాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కి చిరు సన్మానం చేశారు .కార్యక్రమంలో నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడెం సురేష్, శ్రీరంగం శ్రీనివాస్, ఉల్లేరావు ప్రభాకర్, పెండ్యాల రాజు, బద్రు నాయక్, మోడెం రాజు, మహమ్మద్ అమీర్, నవత ఆటో యూనియన్ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న ముఠా అరెస్ట్



## వివరాలు వెల్లడించిన సిపి సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 01 (జనం సాక్షి)** పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభం ఆశ చూపిస్తూ ప్రజల నుండి కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి 5లక్షల92వేల రూపాయలతో పాటు, 684.5 గ్రాముల బంగారు నాణాలు,150 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు :1.తెప్పాలి సైదులు, తండ్రి పేరు బిక్షం, వయస్సు 55, స్వగ్రామం గడ్డి పల్లి, సూర్యాపేట జిల్లా. ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.2. మనుబోతుల రామకృష్ణ, తండ్రి పేరు సాయిరామ్, వయస్సు 36, నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.3. పొడిల సురేష్ కుమార్, తండ్రి పేరు వెంకటనర్సయ్య, వయస్సు 35, స్వగ్రామం పెన్ పహాడ్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం, పాలకుర్తి, జనగామ జిల్లా.4.పొడిల శ్రీధర్, తండ్రి ఆంజనేయులు, వయస్సు 30, స్వగ్రామం హుజూర్ నగర్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం పాలకుర్తి, జనగామ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ.. పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాలోని ప్రధాన నిందితుడు తెప్పాలి సైదులు తన భార్య నారాయణమ్మ పేరు మీద హెబ్సిబా పేరుతో ఒక సంస్థను 2023 సంవత్సరంలో ఏర్పాటు చేసాడు. అనంతరం ప్రధాన నిందితుడు 2024 సంవత్సరంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక లాభాలు ఆశ చూపిస్తూ చీటీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ చిట్టీ లో చేరే వారు ముందుగా ఆరు వేల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. సభ్యులు చెల్లించిన డబ్బులో నాలుగు వేలు తన వద్దనే డిపాజిత్ చేసుకొని మిగితా రెండు రెండు వేల రూపాయలకు సభ్యులకు ఈ సంస్థపై నమ్మకం నమ్మకం కలిగేందుకు సభ్యులకు రెండు వేల రూపాయల విలువ వస్తువులను అందజేస్తాడు వాస్తవంగా ఈ వస్తువుల విలువ కేవలం మూడు వందలు మాత్రమే వుంటాయి. ఈ సంస్థ లో ఒక సభ్యుడు ఎన్ని సభ్యత్వాలైన పొందవచ్చు. ఇందులో జాయిన్ అయిన ప్రతి సభ్యుడికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 20 నెలల పాటు డబ్బు ను తిరిగి అందజేసేవాడు. ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని సుమారు 28, 493 సభ్యత్వాలను నమోదు చేసుకోవడంతో పాటు వీరి నుండి 4వేల రూపాయల చొప్పున మొత్తం 11 కోట్ల39 లక్షల రూపాయలు ప్రజల డబ్బు ను తన వద్దనే భద్రపరుచుకొని వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అదే కాకుండా నిందితుడు సభ్యులకు కేవలం మూడు వందల రూపాయల విలువ వస్తువులను అందజేయడం ద్వారా మరో4కోట్ల 84 లక్షల రూపాయలను మోసం చేసినట్లుగా పోలీసుల దర్యాప్తు లో నిర్ధారణ అయింది.ముఖ్యంగా ప్రజలు అత్యాశతో ఈ సంస్థ లో లక్షల్లో పెట్టుబడి కూడా జరిగింది. ఈ సంస్థపై పోలీసులకు పలు పిర్యాదులు రావడంతో పాటు ఈ ముఠా సభ్యులు ప్రజల సొమ్ము తో తప్పించు పారిపోయే ప్రమాదాన్ని గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి విచారించగా ఈ ముఠా పాల్పడే మోసం పోలీసులకు వెల్లడించడంతో పాటు ఈ ముఠా వసూల్ చేసిన డబ్బును వివిధ 17 బ్యాంకుల్లో జమ చేసినట్లుగా గుర్తించిన పోలీస్ అధికారులు, 5కోట్ల 48 లక్షల, 64 వేల రూపాయలకు సంబంధించి ఎలాంటి లావా దేవీలు జరగకుండా బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడం జరిగిందని. ప్రధాన నిందితుడు పై గతంలో మెదక్, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇల్లందు, ఎల్. బి నగర్ పోలీస్ స్టేషన్ల లో సుమారు పదికి పై గా చీటింగ్ కేసులు ఉన్నట్లు వరంగల్ సీపీ వెల్లడించారు.ఈ సందర్బంగా సీపీ మాట్లాడు తూ ప్రజలు అధిక మొత్తం లో లాభం వస్తున్నది అని బోగస్ కంపెనీ లను నమ్మి ఎక్కువ మొత్తం లో డబ్బులు జమ చేస్తే ఎప్పుడో ఒకప్పుడు ఆ కంపెనీ బోర్డ్ తిప్పేస్తారు అప్పుడు మొత్తం నష్టపోతారు. ఇటువంటి మోసాగాళ్ల మాటలు నమ్మకుండా డబ్బులు పెట్టుబడి పెట్టేముందు జాగ్రత్తగా ఆలోచించాలి తక్కువ సమయం లో ఎక్కువ లాభం వస్తున్నదని చెబితే ఎవరు నమ్మవద్దని సీపీ ప్రజలకు సూచించారు.

ఈ ముఠా పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్న పేట, టాస్క్ ఫోర్స్ ఏసీపీ నర్సయ్య, మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్ పవన్, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, పాలకుర్తి ఎస్. ఐ, టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ వంశీ కృష్ణ, దిలీప్,తో టాస్క్ ఫోర్స్ మరియు పాలకుర్తి పోలీస్ సిబ్బంది ని పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

# బ్యాంకును తరలించవద్దు మేనేజర్ కి వినతిపత్రం



**జనం సాక్షి నెక్కొండ,**నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ను నర్సంపేట వెళ్లే రోడ్డు బ్రిడ్జి కు దగ్గరలో మార్చకుండా యధావిధిగా ఉన్న బిల్డింగ్ లోనే కొనసాగించాలి .నెక్కొండ మండలనికి గుండెకాయ గాఉన్నటువంటి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్వో ఆఫీస్ కి దగ్గర్లో ఉన్నటువంటి బ్యాంకు మరియు బస్టాండ్ కి ఆమడ దూరంలో ఉన్నటువంటి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్యాంకు గా కొనసాగుతుంది. ఈ యొక్క బ్యాంకును ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న నర్సంపేట వెళ్లే రోడ్డు మార్గంలో బ్రిడ్జి దగ్గరికి సొంత ప్రయోజనాల కోసం బదిలించడానికి కొంతమంది వ్యక్తులు చూస్తున్నారు. బ్యాంకును మార్పు చేయడం వలన ఖాతాదారులకు బస్టాండ్ నుండి ఒక కిలోమీటర్ దూరం ఉండడం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటుంది. ముఖ్యంగా వృద్ధులకు సీలకు వెళ్లడానికి,రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇట్టి విషయమును తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మేనేజర్ సానుకూలంగా స్పందించి నా పై అధికారులకు తెలియజేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ వెంకన్న నాయక్, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలోత్. దేవేందర్ నాయక్, నెక్కొండ మండల అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్, జనరల్ సెక్రెటరీ లావుడియా రాజేందర్ నాయక్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

## గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, అక్టోబర్ 1 (జనం సాక్షి):** మండలంలోని ధర్మ తండా గ్రామ మాజీ ఉపసర్పంచ్ భూక్య వీరాసింగ్, యూత్ నాయకులు భూక్య రాజులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో గులాబీ జెండాలు ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకే పెద్ద పీట

## రాణా ప్రతాప్ రెడ్డి



**జనం సాక్షి నెక్కొండ,** నెక్కొండ మండలం కేంద్రం లోని చెరువు ముందు తండా గ్రామానికి చెందిన యువకులు అజ్మీరా సుమన్,బానోత్ నరేష్,బానోత్ శ్రీకాంత్, శ్రీను, తిరుమల్, విక్రమ్, రవీందర్ ,అరవింద్,కిషోర్,సంతోష్ కొయ్యడ అనిల్ ఆధ్వర్యం లోకేంద్రంలోని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష - అశోక్, అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..స్థానిక ఎన్నికల్లో యువతకే ఎక్కువ ప్రాధాన్యత ,ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు.గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాంపెల్లి రాజగోపాల్,ఏండ్ల సతీష్ ,అన్నబోయిన రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

చెన్నారావుపేట, అక్టోబర్ 1 (జనం సాక్షి): భార్య మందలించిందని మనస్థాపంతో భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన భూక్య రమేష్ (48) గత కొద్ది రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. అంతేకాక ఇంటి వద్ద ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటున్నాడు. దీంతో భార్య రజిత ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటే ఎలా కూతురు పెళ్లి ఎలా చేస్తాము అని మందలించగా మనస్థాపం చెంది క్షనికావేశంలో భర్త రమేష్ మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. భార్య రజిత ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# ప్రపంచంలో భారత్ అగ్రగామికోసం ఆర్ఎస్ఎస్ దీక్ష



**.మహాదేవపూర్: అక్టోబర్ 1 జనం సాక్షి .** ప్రపంచంలో భారత్ అగ్రగామి కావడానికి ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన కార్యక్రమాన్ని చేపట్టిందనీ ఆర్ఎస్ఎస్ రాష్ట్ర గ్రామ వికాస్ సంయోజక్ సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ . ఆర్ఎస్ఎస్ కు దేశమే ముఖ్యమని కార్యకర్తలు కూడా దేశం తర్వాతనే ఇతర విషయాలకు ప్రాధాన్యమిచ్చే వారే ఈ సంస్థకోసం నిలబడతారని అన్నారు. పంచ పరివర్తనలో భాగంగా చెట్లు నాటడం, ఒకసారి వాడే ప్లాస్టిక్కు నిషేధించడం, భూగర్భ జలాలను పెంపొందించడానికి కట్టుబడి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. స్వ ఆధారిత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వభాష, స్వవేషం, స్వ సంస్కృతి తోపాటు స్వదేశీ వస్తువులను వాడాలని సూచించారు. హిందూ కుటుంబాలు సమిష్టిగా ఉండేలా మానక మానసిక స్థితిని పెంపొందించే విధంగా చూడాలన్నారు. పండుగ పర్వదినాలలో సమిష్టి కుటుంబంలోని వారందరూ కలుసుకునే సంప్రదాయాన్ని పాటించారన్నారు. పూర్వకాలం నుండి హిందుత్వంలో జ్ఞానానికే ప్రథమ ప్రాధాన్యం ఉన్నదే తప్ప కుల మతాలకు వర్గ విభేదాలకు తావు లేదని అలాంటి సమాజాన్ని పునర్ నిర్మించాలన్నారు అన్నారు. కుల మతాలను పాటించకుండా అందరిలో దైవమున్నాడని భావించే సమరసత కోసం కృషి చేయాలని అన్నారు. పౌర విధులను సక్రమంగా నిర్వహించారని రాజ్యాంగం, చట్టాలను పాటించడం ద్వారా సమాజంలో పౌర భావనను పెంపొందించడం ద్వారా భారతదేశాన్ని మరోపదేళ్లలో ప్రపంచంలోని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ గడ్డం శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు దేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి




**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 1 (జనం సాక్షి)**జెడ్పిటిసి, ఎంపిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ ను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కద్బందిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన జోనల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు లతో కలెక్టర్ సమావేశమైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదాదేవి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు అంకుంఠిత దీక్షతో, చట్టబద్ధంగా, చురుకైన ధోరణితో సిబ్బంది పనిచేయాల్సిన అవసరముందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నియమావళిని, నిబంధనలను ఆకలింపు చేసుకొని సంబంధిత విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. జోనల్ అధికారులు వారి పరిధిలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను వెంటనే సందర్శించి ఫర్నిచర్ టాయిలెట్, లైటింగ్, వెబ్ కాస్టింగ్ తదితర కనీస సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, అదేవిధంగా రూట్ మ్యాపింగ్ చేసుకోవాలని, జోనల్ అధికారులు రిటర్నింగ్ అధికారుల సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదించాలన్నారు. పోలింగ్ సిబ్బందిని సురక్షితంగా పోలింగ్ తేదీకి ఒకరోజు ముందు సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉండేటట్లు చూస్తూ పోలింగ్ పూర్తయిన తదుపరి మెన్ అండ్ మెటీరియల్ రిసెప్షన్ సెంటర్లో సురక్షితంగా చేర్చే బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు.జిల్లాలోని వర్ధన్నపేట మండలంలోని శివరాంపూర్ వద్ద, పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ వద్ద, జాన్ పీరీలు తదితర ఐదు సరిహద్దు ప్రాంతాల్లో స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్లను ఏర్పాటు చేసినట్లు, అదేవిధంగా ప్రతి మండలానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, అక్రమ ప్రచారాలు వంటి ఉల్లంఘనలపై ఈ బృందాలు నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడం ప్రధాన బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. ఎన్నికల విధుల్లో సడలింపు ఏమాత్రం సహించబోమని, నియమావళిని అమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.అన్ని శాఖలు సమన్వయం చేసుకొని జిల్లాలో ఎన్నికలు స్వచ్ఛంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా. సత్య శారద స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పాలత, డిప్యూటీ సీఈఓ వాసుమతి, జోనల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్, వివిఎస్టీ తదితర బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# చింతలపల్లి ఆలయాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు



**చిట్యాల అక్టోబర్ 1 ( జనంసాక్షి)**మండల కేంద్రంలో చింతలపల్లి గ్రామంలో బుధవారం బతుకమ్మ ఆట స్థల ప్రాంగణంలో అన్ని కుల సంఘాలు యువజన సంఘాలు పుర ప్రముఖులు సమావేశమై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా శృంగారపు రంగాచారి, ప్రధాన కార్యదర్శిగా అల్లం తిరుపతి ,కోశాధికారిగా సామల రమేష్, ఉపాధ్యక్షులుగా పిట్టల రమేష్ ,గుర్రపు రాజు, ఓర్సు భద్రయ్య, ప్రచార కార్యదర్శిగా మస్సాపురి రవీందర్, కార్యదర్శులుగా చేర్ల చందు, తూముల సంజీవ్ ,గుండ సురేష్, చిలగాని నాగరాజ్, కార్యవర్గ సభ్యులుగా ఓర్సు శ్రీకాంత్ ,ర్యాకం రవీందర్, బుర్ర నరేష్, సాధుల రవీందర్, పిట్టల రామచందర్, ముస్సాపూరి రమేష్, కోడెల రవి, పెరుమాండ్ల రాజు, చిలుముల రాజేందర్, టేకు రవి ,మేడిపల్లి రాజు, ముఖ్య సలహాదారులుగా చింతల రమేష్, అల్లం రవీందర్, ఆకుల రవీందర్, పిట్టల రాజమౌళి, బుర్ర శ్రీధర్ ,ఆకుల హరీష్, ముస్సాపురి సాయిలు, కోడెల రాయమల్లు, కొక్కుల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ చింతలపల్లి గ్రామంలో ఉన్న ఆలయాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని గ్రామస్తుల సహకారంతో ఆలయాలను ఉన్నతిలో అభివృద్ధి పరిచే విధంగా నడుచుకుంటానన్నారు. తనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

# బాబా ఆలయంలో మహా అన్నదానం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** ఆత్మకూర్ మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో సాయిబాబా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారి పవన్ కుమార్ ఆచార్యులు భక్తులచే అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని బాబా సన్నిధిలో తరించారు. దీంతో ఆలయంలో సాయిబాబా నామస్మరణ మార్మోగింది. గురువారం విజయదశమి పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు సాయిబాబా పల్లకి సేవ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తామని. పల్లకి సేవ అనంతరం బాబా సమాధి ఉత్సవం శమీ పూజ నిర్వహించడం ఆలయ ఉత్సవ సమితి తెలియజేశారు. విజయదశమి రోజున బాబా సన్నిధిలో వాహన పూజలు నిర్వహించబడునునని ఆలయ పూజారి పవన్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోమాడ్ల చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన కార్యదర్శి బూర సతీష్, ఆలయ కమిటీ సభ్యులు సముద్రాల విజేందర్,రేవూరి జలంధర్ రెడ్డి, జంగా నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబు చిట్టి బాబుకు ఘన నివాళి ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పి దళిత ప్రజా సంఘాల




**నర్సంపేట : అక్టోబర్ 1 (జనం సాక్షి)**నర్సంపేట లోని రాం నగర్ లో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పి దళిత ప్రజాపసంగాల జేఏసీ ఆధ్వర్యంలో జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబు కి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ప్రతినిధులు దళిత రత్న కల్లెపెల్లిప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్.ఎంఎస్పి జాతీయ ప్రతినిధి డాక్టర్ వెంకటేశ్వర్లు సోమిడిఅంజన్ రావు, రాజేంద్ర ప్రసాద్ . కోటా డేవిడ్ తడుగులవిజయ్. వాగ్యకారు డుజయ రాజన్న,అందే రవి డి పి టి పి ఎస్ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ మానుకోట జర్నలిస్టు యోధుడు చిట్టిబాబు గొర్రె స్నేహశీలి. ఆత్మీయ బంధువు పుట్టి పెరిగింది నర్సంపేట టౌన్. జీవితం మొదలైన మూలానికి మరణించే సమయానికి ఎక్కడ పోలిక లేదు. అంతా వారి స్వయంకృషి దళిత మాదిగ కులము నిరుపేద జీవితం ప్రారంభించారు. నిబద్ధత. నిజాయితీ వలనే మానుకోట జిల్లా ప్రజలకు . ఆంధ్రప్రభ జిల్లా స్టాపర్ గా 25 సంవత్సరాలుగా తన జనరల్ లిస్టు గా ప్రజా సమస్యలను వెలుగు వెలుగులోకి తెచ్చిన మంచి జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబు.ఘనవినివాళి అర్పించిన ప్రతినిధులు. అశోక్ . సింగారపుబాబు . అనిల్ ఆనందు వీరేశం శివ. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవం



**భీమదేవరపల్లి:అక్టోబర్ 01(జనం సాక్షి)** హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండవీరభద్ర స్వామి దేవస్థానంలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారిని మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో పి.కిషన్ రావు అర్చకులు,సిబ్బంది గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి అలంకారాన్ని దర్శించుకున్నారు.

## డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రాకేష్



నిర్మల్ రూరల్, అక్టోబర్1(జనం సాక్షి)నిర్మల్ జిల్లాకు ఇటీవల గ్రూప్-1నియామకాలలో భాగంగా డిప్యూటీ కలెక్టర్గా నియమించబడిన ఇళ్ళందుల రాకేష్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూ ర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా రాకేష్ అదనపు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేశారు.అనంతరం అదనపు కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన రాకేష్ ప్రజా సేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# కనిపించని పాలపిట్ట

అక్కడే నివాసం ఏర్పరుచుకుంటాయి. అదేవిధంగా గడ్డి మైదానాల వంటి ప్రాంతాల్లో ఎక్కువగా సంచరిస్తూ చిన్నచిన్న క్రిమీ కీటకాలు, ఎలుకలు వంటివి వేటాడి ఆహారంగా తీసుకుంటాయి. కానీ రాను రాను అడవుల నరికివేత, గడ్డి మైదానాలు అంతరించి పోవడం చెట్లను కొట్టివేయడం కారణంగా అవి జీవిస్తున్న ఆవాస ప్రాంతాలు ధ్వంసం అవుతుండడం వల్ల వాటి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. ఫలితంగా అవి కనిపించకుండా పోతున్నాయి. ఈ కారణాల రీత్యా అంతటా ఈ పక్షులు దాదాపు వాటి సంఖ్య 30% వరకు తగ్గి పోయినట్లు పక్షి జాతుల నివేదిక ప్రకటించింది.

**రైతుల నేస్తాలు..**

ఈ పాలపిట్టలు రైతు నేస్తాలు అని కూడ చెప్పవచ్చు. ఎందుకంటే రైతులు పండించే పంటలపై ఏవైనా చీడ పురుగులు, ఇతర క్రిమీ కీటకాలు చేరి పంట నష్టం చేసేటటువంటి పురుగులను, ఇంకా ఎలుకలు, చిన్న చిన్న క్రిమీ కీటకాలను తింటూ పంట నష్టం కాకుండా చూస్తాయి. ఇలా ఆవరణ వ్యవస్థలో రైతులకు ఎంతో మేలు చేస్తూ తమ పాత్రను పోషిస్తాయి. రైతులు పండించే పంట పొలాలపైన విచ్చలవిడిగా క్రిమీ సంహారక మందులు పిచికారీ చేయడం కారణంగా అక్కడ వాటికి ఆహారం దొరకక అవి కనిపిం చకుండా పోతున్నాయి.ఇలా క్రమంగా వాటి సంఖ్య తగ్గిపోతూ వస్తుంది.

**గడ్డి మైదానాలు అంతరించి పోవడం**

పల్లె శివారు అటవీ ప్రాంతాల వద్ద ఉండే గడ్డి మైదానాలు క్రమేపీ అంతరించి పోతుండడం కారణంగా వాటికి ఆహారం దొరక్క, మరో పక్క అవి ఉండడానికి చెట్లు లేకపోవడంతో వాటి మనుగడకే ప్రమాదం ఏర్పడింది. పాలపిట్టల ఆవాస ప్రాంతాలు దెబ్బ తినడం కారణంగా అవి చెట్టుకొకటి పుట్టకొకటి అన్నట్టుగా వాటి పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా భావిస్తున్న కొంతమంది పక్షుల వేటగాళ్ల కన్ను ఈ పాలపిట్టలపై పడింది. దసరా రోజున వీటిని చూస్తే శుభం కలుగుతుందని ప్రచారంలో ఉండడం వల్ల సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో వేటగాళ్లు పంజరంలో బందిస్తూ పెద్ద పెద్ద పట్టణాల్లో వీటిని చూపిస్తూ, విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా వీటిని నేడు పంజరంలో చూసే దీన స్థితికి చేరింది.

**కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది**

ఆవరణ వ్యవస్థలో తమ పాత్రను నిర్వర్తిస్తూ రైతులకు మేలు చేసే ఈ పాలపిట్టలను అందరూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అడవులను నరికివేయకుండా చూడడం, గడ్డి మైదానాలు అంతరించి పోకుండా చూడడం, చెట్లను నరికి వేయకుండా చెట్లను పెంచడం, పంట పొలాలపై క్రిమీ సంహారక మందుల వాడకంను సాధ్యమైనంత వరకు తగ్గించడం, వేటగాళ్ల బారి నుంచి రక్షించడం వంటి పకడ్బందీ చర్యలు చేపడితే పాల పిట్టలకు పూర్వ వైభవం తీసుక రావచ్చు.

**-వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ.**
**ఆదిలాబాద్.**

# దసరా సిద్ధం

- **గ్రామాల్లో జోరుగా గుడుంబా తయారీ**
- **దసరా పండగకు భారీ ఏర్పాట్లు**
- **గాంధీ జయంతితో బెల్టు షాపుల జోరు**



**బెల్లంపల్లి, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గంలో దసరా పండగ నేపథ్యంలో గుడుంబా తయారీ ఊపందుకుంది. పండగలు వస్తే చాలు గ్రామాల్లో గుడుంబా ఏరులై పారుతుంది. గుడుంబా తయారీకి అవసరమయ్యే పటిక, బెల్లం సమీప బెల్లంపల్లి పట్టణం నుంచి యథేచ్ఛగా దిగుమతి అవుతుండటంతో తయారీ మరింత సులభతరంగా మారిపోయింది. అంతేకాకుండా తయారీకి ప్రత్యామ్నాయంగా యూరియా, చక్కెర, ఇతర ముడి పదార్థాలు స్థానికంగా లభిస్తుండటంతో గుడుంబా గుట్టు చప్పుడు కాకుండా తయారు అవుతుంది. అబ్కారి అధికారులు తమ దాడులతో బెంబేలెత్తిస్తున్నప్పటికి తయారీదారులు ఏమాత్రం జంకడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎక్కువగా అటవీ గ్రామాలే ఉన్నాయి. అటవీ ఆనుకొని ఉన్న గ్రామాల్లోనే గుడుంబా తయారీ జోరుగా కొనసాగుతుంది. అటవీ ప్రాంతంలో తయారీ దారులు రోజుకో అడ్డా మారుస్తూ పెద్ద ఎత్తున గుడుంబా తయారీ చేసి రవాణాకు పాల్పడుతున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, కన్నెపల్లి, భీమిని, వేమనపల్లి మండలాల్లో అధికంగా గుడుంబా తయారు చేస్తున్నారు. గతంలో ఇళ్ల పరిసరాలలో గుడుంబా తయారు చేసేవారు కాని అబ్కారి అధికారుల దాడులు అధికం కావడంతో గ్రామాలకు సమీపంలోని అటవీ ప్రాంతాలు, పొలాలు, చేలు, వాగులు, ఒర్రెల సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారీకి పాల్పడుతున్నారు. ఎవరికి అనుమానం రాకుండా రాత్రి సమయంలో తయారీ సామాగ్రి తరలించి పగలు, రాత్రి తేడా లేకుండా పెద్ద ఎత్తున గుడుంబా తయారు చేస్తున్నారు. తయారు చేసిన గుడుంబాను మరో చోటికి తరలించి నిల్వ చేస్తున్నారు. ఆర్డర్లపై గ్రామాల్లోని విక్రయదారులకు ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో తీసుకెళ్లి డోర్ డెలివరీ చేస్తున్నారు.

**నిత్యం దాడులు, మారని తీరు**

గుడుంబా నియంత్రణపై పోలీసులు, అబ్కారి అధికారులు ప్రత్యేక దృష్టి సారించినప్పటికి అంత మొత్తంలో ఫలితం దక్కడం లేదు. పోలీసులు, అబ్కారి అధికారులు నిత్యం మూకుమ్మడిగా దాడులు నిర్వహించి వేలాది లీటర్ల బెల్లం పానకం, గుడుంబా ధ్వంసం చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికి తయారీ మాత్రం ఆగడం లేదు. అబ్కారి అధికారులు రూట్ వాచ్ లు, పెట్రోలింగ్ చేపడుతున్నప్పటికీ తయారీ దారులు అధికారుల కళ్లుగప్పి గుడుంబా సరఫరా చేస్తున్నారు. విక్రయదారులపై కేసులు నమోదైనప్పటికి ఏమాత్రం మార్పు రావడం లేదు. అబ్కారి శాఖ ఆధ్వర్యంలో నమోదు చేసే కేసులు కఠినతరంగా లేకపోవడంతోనే తయారీదారులు మళ్ళీ తయారీకి పాల్పడుతున్నారు.

**దసరాకు భలే గిరాకీ**

పల్లెల్లో సాధారణ రోజుల్లోనే గుడుంబాకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. దసరా, బడగ, డిసెంబర్ 31 లాంటి సందర్భాలు వస్తే గుడుంబా మరింత ఎక్కువగా అమ్ముడు పోతుంది. లిక్కర్ కంటే తక్కువ ధరకు దొరకడంతో పాటు కిక్కు ఎక్కువగా ఉండటంతో గుడుంబా సేవించడానికి ప్రజల చూపుతున్నారు. దసరా పండగ దగ్గరకు రావడంతో ముందుగానే తయారీ దారులు పెద్ద ఎత్తున గుడుంబా తయారు చేసి పెట్టుకున్నారు. పల్లెల్లోనే కాకుండా పట్టణాలకు సరఫరా చేయడానికి సిద్ధం అయ్యారు. ఇప్పటికైనా అబ్కారి అధికారులు సారా పై చర్యలు తీసుకొని కొంతలో కొంతైనా గుడుంబా రవాణా నియంత్రించాలని కోరుతున్నారు.

**బెల్టు షాపుల జోరు...**

గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం ప్రతి ఏటా మద్యం, మాంసం విక్రయాలపై నిషేధం విధించింది. దసరా పండగ ఉన్నప్పటికీ ప్రభుత్వం వైన్ షాపులను మసివేయాలని నిర్ణయం తీసుకుంది. ఈనిర్ణయం వైన్ షాపుల యజమానులకు కాసుల పంట పండించింది. దసరా పండగ సందర్భంగా ఎక్కువ గిరాకీ ఉంటుందనే ఉద్దేశంతో వైన్ షాపుల యజ మానులు ముందస్తుగా షాపుల్లోని మద్యాన్ని బెల్టు షాపులకు తరలించారు. వైన్ షాపుల యజమానులు, బెల్టు షాపుల నిర్వాహకులు కుమ్మక్కై అధిక ధరలకు మద్యం విక్రయించి భారీగా సొమ్ము చేసుకున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో మాములుగా ఒక్కో కోటర్ బాటిల్ పై ఇరవై రూపాయలు అదనంగా తీసుకునే బెల్టు షాపుల నిర్వాహకులు దసరా, గాంధీ జయంతి సందర్భంగా ముప్పై నుంచి యాభై రూపాయల వరకు అదనంగా తీసుకొని మందుబాబుల జేబులకు చిల్లులు పెట్టారు. బీర్లపై అయితే మరీ దారుణంగా దోచుకున్నారు. నూట నలభై, నూట యాభై రూపాయలు ఉన్న బీరు బాటిల్ ఏకంగా రెండు వందల రూపాయలకు అమ్మడం విశేషం. దసరా పండగ సందర్భంగా మద్యం

కోసం తహతహలాడి చివరకు బెల్టు షాపుల నిర్వాహకులు ఎంత చెబితే అంత చెల్లించి కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. బెల్టు షాపులపై కొరడా జులుపించాల్సిన అబ్కారి శాఖ అధికారులు మామూళ్ళ మత్తులో పడి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో వైన్ షాపుల యజమానులు, బెల్టు షాపుల నిర్వాహకులు ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతుందని, ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి బెల్టు షాపులపై కొరడా జులుపించాలని బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్బిఐ మెసెంజర్‌కు జ్ఞాపిక అందజేత

**సారంగాపూర్, అక్టోబర్ 1(జనం సాక్షి) :** సారంగాపూర్ మండలంలోని కౌట్ల (బి) ఎస్బిఐ శాఖలో గత తొమ్మిది సంవత్సరాల నుండి మెసెంజర్ గా విధులు నిర్వహించి నిర్మల్ తన్వి శాఖకు బదిలీపై వెళుతున్న మడి నర్సయ్య కి కౌట్ల (బి) ఎస్బిఐ సి.ఎస్.పి. నిర్వాహకులు ఆర్మూర్ శ్రీనివాస్ మరియు వాళ్ల సోదరులు జ్ఞాపిక ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ గౌని నవీన్ కుమార్, నగదు అధికారి డొంకేశ్వర రామకృష్ణ, హౌస్ కీపర్ అడ్డిగ శరత్, కొత్తపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షో ల బద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణంలో దసరా ఉత్సవ ఏర్పాట్లను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ముందుగా బంగల్ పేట్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్లను, దుర్గా నిమజ్జన శోభయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ , మేడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్‌తోపాటు పట్టణ అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## తుల్జాపూర్ భవాని అమ్మవారిని దర్శించుకున్న ఆలూరు దుర్గామాత స్వాములు



**సారంగాపూర్, అక్టోబర్ 1 (జనం సాక్షి) :** ఆలూరు గ్రామ దుర్గామాత భక్త బృందం బుదవారం తుల్జా భవాని మాతాని దర్శించుకుని తర్వాత పల్లి వైద్యనాథ్ దర్శనం చేసుకోన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహారాష్ట్రలోని తుల్జా భవాని అమ్మవారినీ బృందంల దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో తోట భోజన్న, దేశెట్టి రాజేశ్వర్, స్వామి కర్తే మహేందర్, జగదీష్, గంగాధర్ ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ముఖ్యం

**జెడ్పి సీఈవో గోవింద్....**



**నిర్మల్ రూరల్, అక్టోబర్1 (జనం సాక్షి) :** ఎన్నికల నిర్వహణలో పారదర్శకత,నిష్పక్షపాత ధోరణి ముఖ్యమని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గోవింద్ తెలిపారు. జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్,వార్డు మెంబర్ల వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు శిక్షణా కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఆర్వోలకు,ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాలకు తగిన విధులు,బాధ్యతలు ఎలా నిర్వహించాలి అనే అంశంపై విపులంగా అవగాహన కల్పించారు. అనంతరం ఎన్నికల శిక్షకులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ రోజు నిబంధనలు,ఎలక్షన్ మెటీరియల్ వినియోగం,ఎటువంటి లోపాలు లేకుండా విధులు నిర్వర్తించాలన్న విషయాలు అధికారులకు వివరించారు. శిక్షణ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్,డీఈవో భోజన్న పాల్గొన్నారు.